
ఆఖరి ప్రయాణం
నవల
గంటి భానుమతి

# అంకితం



నాకు వచ్చిన సందేహాలని తీర్చి,
ఈ నవలకి కావలసిన కొన్ని విషయాలని
సేకరించి ఇచ్చిన మా అన్నయ్య

**డా॥ ఉపాధ్యాయుల వెంకట కృష్ణమూర్తి** MD.FICR గారికి

-భాను

# ఆఖరి ప్రయాణం

వైద్య విజ్ఞాన కాల్పనిక నవల

గంటి భానుమతి

గంటి ప్రచురణలు
హైదరాబాద్

# *Aakhari Prayaanam*

A Novel

By **Ganti Bhanumathi**

© Ganti Bhanumathi

*First Edition* : 2011

*Price* : Rs. 100/- 5 $

*For Copies* :
**All leading Book shops**
&
**Ganti Bhanumathi**
Flat # 205, Block - I,
May flower Park Aprts.
Annapurna Colony, Mallapur
Hyderabad - 500 076
Ph: 040-2715 1439

*Book Production* :
**T. Muralidhar Gowd**
9393 176 552

*Cover design*:
**T. Mallesh**

*D.T.P*:
**K.B.T. Kondaiah**

*Published by* :
**Ganti Prachuranalu**
Hyderabad.

*Printed at :*
**Karshak Art Printers**
(*Multicolour Printers & Designers*)
40-APHB, Vidyanagar, Hyderabad - 500 044
Ph : 040-2761 8261

# ఆఖరి ప్రయాణం

సాయంత్రం నాలుగు దాటింది. కానీ, ఉండాల్సిన వేడి లేదు వాతావరణంలో. సముద్రపు ఒడ్డున మనుషుల హడావిడి లేదు. ఎందుకంటే, ఆకాశం నల్లటి మేఘాలతో నీరు కారిపోతోంది. బయట చీకటి వాలుతోంది. ఇంట్లో చీకటి.

కిటికీలోంచి బయట ఉరకలేస్తున్న సముద్రాన్నే చూస్తూ నుంచున్నాను. నీళ్ళు నల్లగా మారిపోయాయి. ఉవ్వెత్తున లేస్తున్న కెరటాలు నురగల్ని, ఒడ్డుకి తెచ్చి పడేస్తున్నాయి.

మేఘాల బరువుకి ఓ పక్కగా ఒరిగిపోయింది ఆకాశం. సరిగ్గా అక్కడే సముద్రపు అంచు. ఆ రెండూ కలుసుకున్నట్లే ఉన్నా, కలుసుకోలేదని ఆ రెండింటికి నడుమ ఉన్న గీత చెప్తోంది.

అక్కడెంత ఒంటరితనం?

ఆకాశం చివర, భూమి అంచున, సముద్రపు అంచున ఒంటరితనమే ఉంటుందా?

జీవితం కూడా అంతే అని మనకు చెప్తున్నాయా! ప్రపంచం తీరే అంతా?

మనిషి ఎప్పుడూ ఒంటరివాడే. మరో మనిషితో కలిసినట్లే ఉన్నా చివరికి మిగిలేది ఒంటరితనమేనా?

"ఏమంటారండీ?"

ఉలిక్కిపడి వెనక్కి తిరిగాను.

ఎదురుగా పబ్లిషర్ స్వామి. వాస్తవంలోకి వచ్చాను.

చాలాసేపటినుంచి, స్వామి ఆ గదిలోనే ఉన్నా కూడా, నా ఆలోచనా లోకంలోకి వెళ్ళిపోయినందుకు ఒక్కక్షణం సిగ్గుపడ్డాను.

వెనక్కి తిరిగి, కిటికీకి వీపు ఆనించి అలాగే నుంచున్నాను.

"క్షమించండి. ఏదో ఆలోచిస్తూండిపోయాను. బయట చీకటి తెరలు దిగిపోతూంటే సముద్రాన్ని చూస్తూ, మీరు ఉన్నారన్న సంగతి కూడా మర్చిపోయాను సారీ" అన్నాను నొచ్చుకుంటూ.

"అబ్బే... ఏం పర్వాలేదండి. కానీ నాకు సమాధానం ఇవ్వలేదు. మీకు టైమిస్తున్నాను. ఎన్ని రోజులయినా పర్వాలేదు కానీ, మీరు ఎప్పుడు మొదలెడ్తారో చెప్పండి".

"ఏదో జంకుగా ఉంది. మీదీ, నాదీ కూడా అనవసర ప్రయాస అవుతుందని నాకనిపిస్తోంది".

'ఆగండి' అన్నట్లుగా అరచేయి ఊపాడు.

"అనవసర ప్రయాస కానీయండి, వ్యర్థ ప్రయత్నం అవనీయండి, ఏమయినా సరే, మన ప్రయత్న మనం చెయ్యడంలో తప్పులేదు కదా! గీతలో కృష్ణుడు ఏమన్నాడు? నీ పని నువ్వు చెయ్యి, నీ కర్తవ్యంలో లోపం రానీకు, మిగిలింది నేను చూస్తాను నా కొదిలెయ్యి అవునా?"

పెదిమలు రెండూ బిగించి, స్వామివైపు చూస్తూ ఏం అనలేదు.

"ఏమంటారు?" అంటూ గడ్డాన్ని ముందుకు తెస్తూ ప్రశ్నించాడు. పెదిమలు విరిచాను.

"ఏమోనండీ, ఏం రాయాలి? ఎలా రాయాలి? ఓ డిజార్డరు గురించి ఏం రాయమంటారు?"

ఉత్సాహంగా ముందుకి వంగాడు.

"హమ్మయ్య! దారిలోకి వచ్చారు. ఏం రాయాలంటే మీ అనుభవాలు రాయండి. ఓ బాధ్యతగల నాగరికురాలిగా, ఈ సమాజంలో ఉంటున్నందుకు, మీరు రాయండి.

మీరు పడ్డ కష్టాలు, అవస్థలు, మీరు ఎదుర్కొన్న ఇబ్బందులు అన్నీ కూడా రాయండి. ప్రజల్లో అవేర్‌నెస్ రావాలి ఈ మాత్రం" అంటూ ఆగిపోయాడు.

ఒకలాంటి ఇబ్బంది, భయం నన్ను చుట్టేసింది.

"నాలో ఉన్న డిజార్డరు... అదే ఈ హీమోఫీలియా గురించి రాయమంటారా?

నాలోని హీమోఫీలియాని, నా కొడుక్కి, నా ఎక్స్‌క్రోమోజోం ద్వారా సరఫరా చేసేసి, ఓ హీమోఫీలిక్ కొడుకుకి తల్లిగా నేను పడ్డ ఆవేదన రాస్తే ఎవరు చదువుతారు?

రెండో ఏటనుంచే రక్తం ఎక్కిస్తూ ప్రాణం నిలబెడ్తున్న ఓ అమాయకుడి గురించి రాయమంటారా?

అలా రక్త ఎక్కిస్తున్నప్పుడు, హెచ్.ఐ.వి.తో కూడిన రక్తం కూడా కలిసి పోయిందన్న బాధని రాయమంటారా?

హెచ్.ఐ.వి. ఓ అమాయకుడికి సోకిందన్న మా బాధని ఏ మాత్రం బయటికి చెప్పుకోలేని అశక్తతని అక్షరాల్లో చూపాలా...

ఏడేళ్ళు నిండిన వెంటనే ఎయిడ్స్‌తో బాధపడ్తున్నాడని తెలిసిన తల్లిగా, ఆ కొడుకుతో మేమంతా కలిసి, ప్రతీరోజూ, ప్రతీ నిముషం, మృత్యువు దగ్గరికెళ్ళి పోతున్న ఆ కొడుకు పడ్డ నరకయాతనతో, జరిపిన పోరాటం గురించి రాయమంటారా? అసలు ఎక్కడినుంచి మొదలు పెట్టాలో ఎలా మొదలు పెట్టాలో" నా గొంతు వొణికింది.

స్వామి చూసే చూపులో జాలి, ఆవేదన నాకు కనిపించాయి.

"సారీ! మిమ్మల్ని బాధపెడ్తున్నానా అని అనిపిస్తోంది. కానీ ఇంతవరకూ ఇలాంటి అనుభవాల్ని పాశ్చాత్యులు చాలా ధైర్యం చేసి ముద్రించారు. తెలుగులో కూడా రావాలి. నేను ధైర్యంగా ముందుకి అడుగు వేస్తున్నాను కదా! మీరు ఊ ఉంటే నా దారిలోకి వచ్చేయండి. మీరు రాయాలి. నేను పుస్తకం వేయించాలి. "ఎక్కడినుంచి అయినా మొదలు పెట్టండి. అది మీ ఇష్టం. మీ బాబు పుట్టిన దగ్గరనుంచో, మొదటిసారి ఆ డిజార్డర్‌ని కనుక్కున్నప్పటినుంచో, అది మీ ఇష్టం. వాడి హీమోఫీలియా వాడికి ఎలాంటి జీవితాన్నిచ్చిందో... ఏడేళ్ళకే ఎయిడ్స్ వచ్చిందని తెలిసి, మీ కుటుంబం అనుభవించిన నరకం లాంటి జీవితం గురించి రాయండి. మీ ఇష్టం. మీరు ఎలా

మొదలు పెట్టినా, ఎక్కడినుంచి మొదలు పెట్టినా అవి మాత్రం ప్రజల్లోకి వెళ్ళాలి. అనుభవాలకి స్పందించినంతగా, అంత త్వరగా, వేరే దానికీ స్పందించరు. మీరు రాయగలరు. దీనికోసం మీరు ఓ అనుభవం ఉన్న రచయిత్రి కానవసరం లేదు. ఇది ఊహ కాదు, సృష్టికాదు. ఇందులో సృజనాత్మకత ఏమీ లేదు. పచ్చినిజం, లోకానికింకా తెలీని నిజాలు...”

ఆలోచనలో పడ్డాను.

నా జీవితం, నా కొడుకు జీవితం, అందరం కలిసి జీవించిన క్షణాల్ని, ఘటనలని, ప్రతిఘటనల్ని, సంఘటనల్ని, ఓ పుస్తకం లాగా రాసి ఇవ్వమని పానకాల స్వామి, దాదాపు ఏడాది నుంచి అడుగుతున్నా నేనే, నా మీద, నేను రాయడం మీద, పఠనాసక్తి తగ్గిపోయిన మనుషుల మీద నమ్మకం లేక తాత్సారం చేస్తున్నాను. ఆరంభ శూరత్వం అవుతుందేమోనని భయం.

“పర్వాలేదండి. మొదలు పెట్టేయండి, అన్నీ కూడా వాటంతట అవే మీ మైండ్‌లోకి వస్తాయి. మీకేం కావాలన్నా నన్ను కాంటాక్ట్ చేయండి” అంటూ లేచాడు స్వామి.

నేను కిటికీ దగ్గర్నుంచి ఓ రెండడుగులు ముందుకేశాను.

“నా ఫోన్ నంబర్లు అవీ జాగ్రత్తగా ఉన్నాయా? పోయాయా?” చిరునవ్వుతో అడిగాడు.

ఉన్నాయన్నట్లుగా తలూపాను.

“మరింక ఆలస్యం చేయకండి. మొదలెట్టేయండి. మరి నేనుంటాను” అంటూ తలుపు తీసుకుని, వెంటనే తలుపు మూసి, వెళ్ళిపోయాడు.

ఒక్కక్షణం అక్కడే నుంచుని, మూసిన తలుపుకేసి చూసి, చిన్నగా నిట్టూరుస్తూ బాల్కనీలోకి వచ్చాను.

చల్లటి వర్షంతో కూడిన గాలి మొహాన్ని బరువుగా తాకింది. గడియారం ఐదుగంటలు కొట్టింది.

ఆకాశం కేసి చూశాను. ఈ నల్లటి కారుమబ్బులే లేకపోతే ఎంతందంగా ఉండేదో సముద్రం, పౌర్ణమి నిండు చంద్రుడు కనపడేవాడు.

వీస్తున్న తేమగాలిలో, హోరున కురుస్తున్న వర్షంలో, పరవళ్ళు తొక్కుతున్న సముద్రాన్ని చూస్తున్నాను.

హడావుడిగా, ఎవరో తరుముకొస్తున్నట్లుగా, ముందుకు పరిగెడ్తున్న అలలు ఒక్కసారిగా పైకి లేచి కింద పడిపోతున్నాయి.

ఈ సముద్రాన్ని చూసి ఎన్నో నేర్చుకోవచ్చు. ఎవరి సంగతో ఎందుకు, నా మటుకు నేనే ఎన్నో నేర్చుకున్నాను.

సముద్రం ఓ బహుభాషావేత్త.

పసివాళ్ళని చేస్తుంది. వేదాంతుల్ని చేస్తుంది.

ప్రతీ కెరటం ఎలా పోరాడాలో నేర్పుతుంది. ఒడ్డుకి చేరిన ప్రతీ కెరటం ఓ రకమైన విశ్వాసాన్ని పెంచుతుంది. ఒడ్డుకి చేరని ప్రతీ కెరటం ఆశావాది తత్వాన్ని పెంచుతుంది, నేర్పిస్తుంది.

నా జీవితంలాగే ఎన్నో ఆట్లు, పోట్లు.

పెను తుఫాన్లో మునిగిపోయి, మునిగిపోతూ ఒడ్డుకి చేరిన సమయంలో ఎన్నో... ఎన్నో...

ఎంతసేపు అలా ఉన్నానో నాకే తెలీదు.

"ఏం రత్నా! ఏం జరిగింది? ఏమైంది? ఎందుకలా ఉన్నావ్" నా పక్కన నుంచున్నాడు చంద్రం.

ఎప్పుడొచ్చాడో గమనించనే లేదు.

దృష్టి మళ్ళిస్తూ పక్కకి తిరిగాను. చంద్రాన్ని చూశాను.

"ఏం లేదు. ఇవాళ మళ్ళీ ఆ పబ్లిషర్ స్వామి మనింటికి వచ్చాడు" ఆగి చంద్రం మొహంలోకి చూశాను.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2384**

* * *